రాగం :
తాళం :

రచన :
సంగీతం :
గానం :

# 148. శిశిరం తడబడింది

ప॥ మౌనంలా మ్రోగింది పూల సవ్వడి
శిశిరకాంత కదిలింది అడుగు తడబడి
విరజల్లే మధూలికను స్వాగతాలకైవడి
ఋతురాజిటు అరుదెంచగ అవనికెంత సందడి ॥మౌనంలా॥

చ॥1 చంద్రకాంత కుసుమాలతో చైత్రదీపము
వెలిగించెను హృదయంలో ప్రతి నికుంజము
సౌరభాల వెల్లువలిక పృథివి మొత్తము
రసరాగము శ్రుతి చేసెను జనుల చిత్తము ॥మౌనంలా॥

చ॥2 కిసలయమై మెఱిసింది గున్నమావి పెదవి
పంచమాని కెగసింది కోయిలమ్మ పదవి
తుషారాంక చరమాంకం వసంతమై తోచె
మేదిని ముఖచిత్రంలో సంతసమై పూచె ॥మౌనంలా॥